# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక








ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 190, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య పేజీలు : 8 వెల రూ. 2 శనివారం -10 - అక్టోబర్ - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana





### అమరావతిలో చెస్ అకాడమీ..

### కోనేరు హంపికి మంత్రి లోకేశ్ హామీ

- మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన చెస్ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి
- అమరావతిలో చెస్ అకాడమీ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి
- హంపి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన మంత్రి
- ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ
- ఒలింపియాడ్ పతకాల విజేతగా నిలిచిన హంపిని అభినందించిన లోకేశ్

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు.. ఇది మా విధానం

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ల అమలుపై కీలక ప్రకటన

- ★ చట్టపరంగా వీలుకాకపోయినా పార్టీపరంగా సీట్లు కేటాయిస్తాం
- ★ వైసీపీ వల్లే బీసీలు రిజర్వేషన్లు కోల్పోయారని టీడీపీ ఆరోపణ
- ★ గత, ప్రస్తుత ప్రభుత్వాల్లో బీసీల కోసం అమలు చేస్తున్న పథకాల వెల్లడి
- ★ బీసీల రాజకీయ ఎదుగుదలకు ఎప్పుడూ అండగా ఉంటామని స్పష్టీకరణ
- ★ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో టీడీపీ ప్రకటన



అమరావతి: సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో తెలుగుదేశం పార్టీ తన విధానాన్ని స్పష్టం చేసింది. చట్టపరమైన ఆమోదం లభించకపోయినా, పార్టీ తరపున బీసీలకు 34 శాతం సీట్లు కేటాయించి వారి రాజకీయ గౌరవాన్ని కాపాడతామని కీలక ప్రకటన చేసింది. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు జీవో 105, 1065 ద్వారా 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నం మిగతా 2 లో

### విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు
- పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 దర్శన టికెట్లు రద్దు

అమరావతి: విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొననున్నారు. అక్టోబర్ 14వ తేదీన ఆమె దుర్గమ్మను

### నందిగ్రామ్‌లో బీజేపీ రికార్డు విజయం.. 1.22 లక్షల ఓట్ల భారీ మెజారిటీ!




- హసిరాణి రథ్‌కు 1,64,427 ఓట్లు
- కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు 41,674 ఓట్లు
- మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పోటీకి దూరం
- సువేందు అధికారి నందిగ్రామ్‌ను వదులుకోవడంతో ఉపఎన్నిక
- ఈ ఫలితంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం

### భారత పైలట్ స్మిత్ మచ్చర్‌కు ఇజ్రాయెల్ అత్యున్నత పౌర సాహస పురస్కారం




- స్మిత్ కోలుకున్నాక పురస్కారం అందిస్తానన్న అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్
- సహ పైలట్ దాడిని ఎదుర్కొని 174 మంది ప్రాణాలను కాపాడిన మచ్చర్
- గాయపడినా కాక్‌పిట్ తలుపు తెరిచి ప్రయాణికులకు సహకరించిన పైలట్
- దాడి చేసిన సహ పైలట్‌ను అదుపులోకి తీసుకున్న ప్రయాణికులు
- ఆరుగురు ఇజ్రాయెల్ పౌరులకూ సాహస పురస్కారాలు




### బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై చంద్రబాబు స్పందన

- స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటరాదన్న హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
- కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా బీసీలకు అండగా ఉంటామన్న చంద్రబాబు

# నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు.. యోగి సర్కారు కీలక నిర్ణయం!

## పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం

- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
- మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి
- విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ
- తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు



ఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా 2 లో

# రెండు ఉప ఎన్నికల్లోనూ టీవీకే ఘన విజయం!

## తమిళనాడులో సీఎం విజయ్‌కు బూస్ట్..

- మదురాంతకంలో మరగతం కుమరవేల్ 17,554 ఓట్ల మెజారిటీతో విజయం
- ధారాపురంలో 10,196 ఓట్ల మెజారిటీతో గెలిచిన సత్యభామ
- అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి టీవీకేలో చేరడంతో అనివార్యమైన ఉపఎన్నికలు
- 4 నెలలుగా చేసిన పనులకు ప్రజలు ఇచ్చిన మద్దతుగా టీవీకే నేతల అభివర్ణన
- ఈ విజయాలతో విజయ్ ప్రభుత్వానికి రాజకీయంగా ఊరట



తమిళనాడు : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఉప ఎన్నికల్లో మిగతా 2 లో




### ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?: కిషన్ రెడ్డి

- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ
- ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం

# రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులపై సమావేశం

## 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి

- 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం
- వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి
- ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు



హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 12వ తేదీన మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ముఖ్యమంత్రి గారు నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముంది.

### జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన.. నెలలోగా దరఖాస్తులు క్లియర్




- జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

హైదరాబాద్: తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
వికారాబాద్ జిల్లా
శనివారం - 10 - అక్టోబర్ - 2026

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

– పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

## పూడూరు మండల సర్వసభ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పూడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ సమావేశంలో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.



ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు వేగంగా, పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి శాఖ ప్రజలకు మరింత జవాబుదారీతనంతో సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పూడూరు మండల పిఏసిఎస్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, పరిగి ఆత్మ కమిటీ చైర్మన్ కక్కులూరి శ్రీనివాస్ రెడ్డి , సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పరిగిలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు..

పరిగి ఎమ్మెల్యే పి రామ్మోహన్ రెడ్డి

## పరిగిని క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్):: పరిగి నియోజకవర్గంలో 70వ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల నిర్వహణ ఎంతో సంతోషకరమైన విషయమని,ఈ పోటీలను విజయవంతం చేయడానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కోరారు. పది జిల్లాలకు చెందిన అండర్-17 బాలబాలికల తైక్వాండో పోటీలు పరిగి పట్టణంలోని నంబర్ వన్ స్కూల్ పక్కన ఉన్న స్టేడియం గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 12వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి క్రీడాకారులు,క్రీడాభిమానులు, క్రీడా బంధువులు, ప్రజలందరూ విచ్చేసి విజయవంతం చేయాలని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన జట్టు తెలంగాణ రాష్ట్రం తరఫున జమ్మూ కాశ్మీర్‌లో జరిగే 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతుందని తెలిపారు. పరిగి నియోజకవర్గాన్ని క్రీడలకు వేదికగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించి, పది జిల్లాలకు చెందిన తైక్వాండో క్రీడాకారులు పరిగికి వచ్చేలా చేసి, ఇక్కడే రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మన ప్రాంత యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. “క్రీడా స్ఫూర్తిని చాటుదాం... యువతను ప్రోత్సహిద్దాం... పరిగిని క్రీడా వేదికగా నిలుపుదాం” అని పిలుపునిచ్చారు. క్రీడాకారులు, క్రీడా బంధువులు, క్రీడాభిమానులు, ప్రజలందరికీ ఈ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు హాజరై విజయవంతం చేయాలని పరిగి ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు.

# రాయవరంలో వివాహిత అనుమానాస్పద మృతి

## ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసుల దర్యాప్తు



పల్నాడు జిల్లా...మాచర్ల అక్టోబర్ 9:(మహి న్యూస్): పల్నాడు జిల్లా ,మాచర్ల మండల పరిధిలోని రాయవరం గ్రామంలో బత్తుల హరిత (20) అనే వివాహిత అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందింది.శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఆమె ఉరివేసుకున్నట్లు సమాచారం.అయితే ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.రాయవరం గ్రామానికి చెందిన హరితకు శేఖర్‌తో ఆరు సంవత్సరాల క్రితం వివాహమైనట్లు సమాచారం.వీరికి ఒక కుమారుడు ఉన్నాడు.హరిత మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.సమాచారం అందుకున్న మాచర్ల రూరల్ ఎస్సై వెంకట్రావు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు.హరిత మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? ఆమె ఆత్మహత్యకు పాల్పడటానికి గల కారణాలేమిటి? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. పోలీసుల దర్యాప్తు పూర్తయిన తర్వాతే మృతికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# భారత సంతతి నవనీతమ్ నవీ పిళ్లైకి నోబెల్ శాంతి బహుమతి!

ఓస్లో: ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే 2026 సంవత్సరపు నోబెల్ శాంతి బహుమతి ప్రకటన వెలువడింది. అంతర్జాతీయ చట్టాల పరిరక్షణకు, ప్రపంచ శాంతి స్థాపనకు, మానవ హక్కుల పరివర్తనకు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న ప్రముఖ దక్షిణాఫ్రికా న్యాయకోవిదురాలు, భారతీయ తమిళ సంతతికి చెందిన నవనీతమ్ నవీ పిళ్లై ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. నవీ పిళ్లై తల్లిదండ్రులు భారత్ నుంచి వలస వెళ్లిన తమిళ కుటుంబానికి చెందినవారు. దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో ఆమె సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. సౌతాఫ్రికా హైకోర్టులో తొలి మహిళా జడ్జిగా, యుగోస్లేవియా అంతర్జాతీయ క్రిమినల్ ట్రిబ్యునల్ జడ్జిగా, రువాండా నరమేధ ట్రిబ్యునల్ అధ్యక్షురాలిగా ఆమె కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 2008 నుంచి 2014 వరకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గా ఆమె ప్రపంచ వ్యాప్తంగా అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారు. వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కులు, శరణార్థుల రక్షణ కోసం నిర్విరామంగా పోరాడారు. మానవ హక్కుల పరిరక్షణలో ఆమె చేసిన విశేష కృషికి గాను గతంలో అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు ఆమెను వరించాయి. ఇందులో భాగంగానే 2024 సంవత్సరానికి గాను ఆమెకు ప్రతిష్టాత్మక సిడ్నీ శాంతి పురస్కారం లభించింది. తాజాగా ఆమె సేవలను గుర్తించిన నార్వే నోబెల్ కమిటీ అత్యున్నతమైన ‘నోబెల్ శాంతి బహుమతి-2026’ను ప్రకటించడంతో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల పరిరక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ం

# ఉప ఎన్నికల కౌంటింగ్.. తమిళనాడులో దూసుకెళ్తున్న టీవీకే!



చెన్నై: దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేకెత్తిస్తున్న ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. అసోంలోని నాగావ్ లోక్‌సభ స్థానంతో పాటు, పశ్చిమ బెంగాల్, తమిళనాడులోని పలు అసెంబ్లీ స్థానాల్లో ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ముఖ్యంగా తమిళనాడులో అధికార టీవీకే పార్టీ హవా స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో పోటీ జరుగుతున్న కీలక స్థానాల్లో టీవీకే అభ్యర్థులు ఘన విజయం దిశగా దూసుకెళు_న్నారు. మదురాంతకంలో టీవీకే అభ్యర్థి మరగతం కుమరవేల్ తన సమీప ప్రత్యర్థిపై సుమారు 10వేల ఓట్ల ఆధిక్యంలో, ధారాపురంలో టీవీకే అభ్యర్థి పి. సత్యభామ 9500 ఓ?ట్ల ఆధిక్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ అనూహ్య ఆధిక్యాలతో తమిళనాడు వ్యాప్తంగా ఉన్న టీవీకే శ్రేణులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. పార్టీ కార్యాలయాల వద్ద బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. తుది ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# దుర్గామండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా

## గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్లు, పట్టణాల్లో 5 కిలోవాట్ల వరకు ఉచితం

## అక్టోబర్ 11 నుంచి 20 వరకు ఉచిత విద్యుత్ సదుపాయం

## విద్యుత్ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి



విజయవాడ, అక్టోబర్ 9: (మహి న్యూస్): విజయదశమి పండుగ సందర్భంగా దుర్గాదేవి మండపాలకు ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 కిలోవాట్లు, పట్టణ ప్రాంతాల్లో 5 కిలోవాట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అనుమతి పొందిన దుర్గామండపాల నిర్వాహకులు నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్దేశించిన పరిమితికి మించి విద్యుత్ అవసరమైతే సాధారణ తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

### విద్యుత్ భద్రతకు ప్రాధాన్యం

మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎండీ సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా మండపాలను ఏర్పాటు చేయాలని, మండపాల పైనుంచి విద్యుత్ తీగలు వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్ అలంకరణల కోసం నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు, ప్లగ్‌లను మాత్రమే వినియోగించాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వాటిని తాకరాదని, వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి తెలియజేయాలని పి. పుల్లారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పొన్నూరు న్యాయ సేవా కమిటీలో ఆఫీస్ సబార్డినేట్ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

## ఒక పోస్టు ఖాళీ.. నెలకు రూ.15 వేల వేతనం

## 7వ తరగతి ఉత్తీర్ణులు, ఇంటర్మీడియట్ ఫెయిలైన వారు అర్హులు

## అక్టోబర్ 31 సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలి

గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): పొన్నూరు మండల న్యాయ సేవా కమిటీలో ఖాళీగా ఉన్న ఒక ఆఫీస్ సబార్డినేట్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. సాయి కల్యాణ్ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఏపీసీఓఎస్ మార్గదర్శకాల ప్రకారం నియామకం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 7వ తరగతి ఉత్తీర్ణులైన వారు, ఇంటర్మీడియట్ ఫెయిలైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అంతకంటే ఎక్కువ విద్యార్హత ఉన్నవారిని పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేశారు. డ్రైవింగ్, ఎలక్ట్రికల్, కార్పెంటరీ, ప్లంబింగ్, వంట, గార్డెనింగ్ తదితర నైపుణ్యాలు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. 2026 అక్టోబర్ 1 నాటికి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులకు పదేళ్ల వయో సడలింపు ఉంటుందని వివరించారు. ఎంపికైన వారికి నెలకు రూ.15 వేల వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు.

### దరఖాస్తుల సమర్పణ వివరాలు

అభ్యర్థులు నిర్ణీత నమూనాలో పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 31వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్ భవనాలు, జిల్లా కోర్టు ప్రాంగణం, గుంటూరు చిరునామాకు నేరుగా లేదా పోస్టు ద్వారా పంపాలి. దరఖాస్తుతో పాటు విద్యార్హత ధ్రువపత్రాలు, పుట్టిన తేదీ ధ్రువపత్రం, వర్తించే కుల ధ్రువపత్రం, నైపుణ్య ధ్రువపత్రాలు (ఉంటే), గెజిటెడ్ అధికారి ధ్రువీకరించిన పాస్‌పోర్టు ఫొటో జత చేయాలి. రూ.70 స్టాంపులు అతికించిన, స్వీయ చిరునామా రాసిన రిజిస్టర్డ్ పోస్టు కవరును రసీదు ధ్రువీకరణతో జతచేయడం తప్పనిసరి. లేకపోతే దరఖాస్తును పరిగణనలోకి తీసుకోరని తెలిపారు. మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, దరఖాస్తులు ఎక్కువగా వస్తే అర్హతల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం నియామక అధికారికి ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారికి ప్రయాణ భత్యం చెల్లించబోమని, ఈ నియామకం తాత్కాలికమని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ప్రతి శ్వాసకూ మెదడులో ప్రత్యేక ముద్ర!

## శ్వాస తీరుకు, మెదడు తరంగాలకు మధ్య బలమైన అనుసంధానం

## జ్ఞాపకశక్తి, భావోద్వేగాలపై ఉచ్ఛ?ఛ్వస--నిశ్వాసాల ప్రత్యక్ష ప్రభావం

## ప్రాణాయామం లేదా శ్వాస నియంత్రణకు రుజువులు వెతికిన పరిశోధకులు

## యూసీ శాన్ డియాగో పరిశోధనలో ఆసక్తికర విషయాలు వెల్లడి



మనం శ్వాస ద్వారా పీల్చుకునే గాలి ప్రాణాన్ని నిలబెట్టటమే కాకుండా, మెదడు పనితీరును అనుక్షణం నియంత్రిస్తుందని సరికొత్త శాస్త్రీయ పరిశోధనలో వెల్లడైంది. తీసుకునే ప్రతి శ్వాసకూ మెదడులోని విద్యుత్ తరంగాల రూపకల్పనతో విడదీయరాని అనుబంధం ఉంటుందని, ప్రతి శ్వాస మెదడుపై ఒక ప్రత్యేక ముద్రను (న్యూరల్ సిగ్నేచర్) వేస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్ని?నయా శాన్ డియాగో పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనం వివరాలు ప్రతిష్టాత్మక ‘జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్’లో ప్రచురితమయ్యాయి.

శ్వాస తరంగాల రూపమే కీలకం

సాధారణంగా వైద్య రంగంలో ఒక వ్యక్తి నిమిషానికి ఎన్నిసార్లు శ్వాస తీసుకుంటున్నారనే లెక్కను మాత్రమే పరిశీలిస్తుంటారు. అయితే, ఈ విధానం వల్ల ఎంతో కీలకమైన సమాచారం వెలుగులోకి రాకుండా పోతోందని పరిశోధకులు స్పష్టం చేశారు. మనం శ్వాస పీల్చుకునే లోతు, విడిచిపెట్టే వేగం, శ్వాసల మధ్య ఉండే కొన్ని మిల్లీసెకన్ల విరామం.. ఇలా ప్రతి మార్పు ఒక ప్రత్యేక తరంగంలా ఏర్పడుతుంది. శ్వాస తరంగాల్లోని ఈ సూక్ష్మ తేడాలు మెదడు కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా ప్రతిబింబిస్తాయని పరిశోధకులు కనుగొన్నారు.

పరిశోధన సాగిందిలా..

ఔషధాలకు లొంగని మూర్ఛ వ్యాధి (ఎపిలెప్సీ) చికిత్స కోసం నిరంతర పర్యవేక్షణలో ఉన్న 16 మంది రోగులపై ఈ అధ్యయనం నిర్వహించారు. వారి మెదడు భాగాల్లో అమర్చిన అధునాతన ఎలక్ట్రోడ్ల ద్వారా న్యూరల్ యాక్టివిటీ వివరాలను సేకరించారు. అదే సమయంలో వారు ముక్కు ద్వారా పీల్చుకునే గాలి ప్రవాహం, ఛాతీ, పొట్ట కదలికలను సెన్సర్ల సాయంతో రికార్డు చేశారు. ఈ డేటాను సరిపోల్చగా, శ్వాస రూపం మారిన ప్రతిసారీ మెదడులోని సంకేతాలు కూడా దానికి తగినట్లుగా రూపాంతరం చెందుతున్నట్లు స్పష్టమైంది.

జ్ఞాపకశక్తి, భావోద్వేగాలతో ప్రత్యక్ష లింకు

మెదడులో ఆలోచన, ప్రవర్తన, భావోద్వేగాలు, జ్ఞాపకశక్తిని నియంత్రించే కేంద్రాలపై ఈ శ్వాస తీరు నేరుగా ప్రభావం చూపుతోందని పరిశోధకుల బృందం నాయకురాలు డా. ఈనా కోసిక్--రోస్ తెలిపారు. శ్వాస తీసుకునే సమయంలో మెదడు సమాచారాన్ని గ్రహించే విధానం, శ్వాస వదిలే సమయంలో స్పందించే తీరు భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. మానసిక ఒత్తిడి, ఆందోళనలను నియంత్రించటానికి ప్రాణాయామం లేదా శ్వాస నియంత్రణ పద్ధతులు ఎందుకు అద్భుతంగా పనిచేస్తాయనే దానికి ఈ ఫలితాలు శాస్త్రీయ ఆధారాన్ని చూపుతున్నాయి.

ఆకస్మిక మరణాలకు అడ్డుకట్ట

ఈ పరిశోధన ఫలితాలు ప్రాణాంతక సమస్యలను ముందస్తుగా గుర్తించేందుకు దోహదపడతాయని శాస్త్రవేత్త డా. బ్రాడ్లీ వాయిటెక్ పేర్కొన్నారు. మూర్ఛ వ్యాధిగ్రస్తుల్లో ఆకస్మిక మరణాలు, పసిపిల్లల్లో నిద్రలోనే శ్వాస ఆగి చనిపోయే సడెన్ ఇన్‌ఫాంట్ డెత్ సింద్రోమ్ వంటి ప్రమాదాలను విశ్లేషించేందుకు ఇది ఉపయోగపడుతుంది. శ్వాస ఆగిపోవటానికి ముందు మెదడు సంకేతాల్లో చోటుచేసుకునే మార్పులను విశ్లేషించి ప్రాణాలను కాపాడే వైద్య పరికరాల రూపకల్పనకు ఈ ఆవిష్కరణ మార్గం సుగమం చేయనుంది.

# మాంసం మార్కెట్లో చికెనే కింగ్..!

## ప్రపంచ మాంసం ఉత్పత్తిలో కోళ్లు,పందులదే 74 శాతం వాటా

## తక్కువ స్థలంలో, కొద్ది రోజుల్లోనే కోతకు వస్తుండటంతో వీటి పెంపకంపైనే రైతుల మొగ్గు

## ఐరాస ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) నివేదిక వెల్లడి



ప్రపంచవ్యాప్తంగా ఒకప్పుడు పచ్చిక బయళ్లలో మేసే పెద్ద పశువులపై ఆధారపడిన మాంసం ఉత్పత్తి రంగం, ఇప్పుడు వేగంగా చికెన్, పందులు వంటి (ఒకే జీర్ణాశయం కలిగిన మోనోగ్యాస్ట్రిక్) చిన్న జీవుల వైపు మళ్లింది. ప్రపంచ వార్షిక మాంసం ఉత్పత్తిలో ఏకంగా 74 శాతం వాటా కోళ్లు, పందులు, టర్కీ కోళ్లు, బాతుల నుంచే లభిస్తోందని ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) తాజా నివేదికలో వెల్లడించింది. ఆవులు, ఎద్దులు, గొర్రెలు, మేక లు వంటి నెమరువేసే జంతువుల వాటా కేవలం 26 శాతానికే పరిమితమైందని స్పష్టం చేసింది. పశుపోషణ రంగం ప్రపంచ వ్యవసాయ స్థూల ఉత్పత్తిలో 40% వాటాను కలిగి ఉంది. ఇది సుమారుగా 1.8లక్షల కోట్ల డాలర్లకు సమానం.

### ఎందుకీ అనూహ్య మార్పు?

ప్రపంచవ్యాప్తంగా భూమి లభ్యత తగ్గటం, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల కొరత, వేగంగా మారుతున్న ఆర్థిక సమీకరణాలు ఈ మార్పునకు ప్రధాన కారణాలని ఎఫ్ఏఓ విశ్లేషించింది. పెద్ద జంతువులను మాంసం కోసం పెంచాలంటే విస్తారమైన పచ?చక బయళ్లు, స్థలం అవసరం. కానీ పౌల్ట్రీ రంగం విస్తరణకు చాలా తక్కువ భూమి సరిపోతుంది. అడవుల విస్తీర్ణం తగ్గకుండా చూడాల్సిన అవసరం రీత్యా ఈ మార్పు అత్యంత కీలకమైన అంశంగా మారింది. కోళ్లు తక్కువ దాణాను తిని, అత్యంత వేగంగా బరువు పెరుగుతాయి. దీనివల్ల ఉత్పత్తి వ్యయం తగ్గటమే కాకుండా తక్కువ సమయంలో దిగుబడి చేతికొస్తుంది. గ్రామాల్లో వ్యవసాయ కార?మకుల లభ్యత ప్రపంచవ్యాప్తంగా తగ్గుతోంది. దీంతో, తక్కువ మందితో సులభంగా నిర్వహించగల బ్రాయిలర్ కోళ్ల పెంపకం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. మటన్‌తో పోలిస్తే చికెన్ ధరలు మధ్యతరగతి, పేద వర్గాలకు అందుబాటులో ఉండటం ప్రపంచవ్యాప్తంగా వీటి వినియోగాన్ని విపరీతంగా పెంచింది.

### పర్యావరణ అనుకూలత

మానవ కారక ఉద్గారాలలో పశుసంవర్ధక రంగం వాటా 12 శాతం ఉంది. ఇందులో అత్యధిక వాటా ఆవులు, గేదెలు నెమరు వేసేటప్పుడు వెలువడే మీథేన్ ద్వారానే వస్తోంది. దీనితో పోలి?చతే కోళ్ల పెంపకం వల్ల వెలువడే ఉద్గారాల తీవ్రత చాలా తక్కువ కావటం పర్యావరణపరంగా కలిసివచ్చే అంశం. రాబోయే దశాబ్దాల్లో పెరుగుతున్న జనాభాకు తక్కువ వనరులతో చౌకైన జంతు ప్రోటీన్‌ను అందించటంలో కోళ్లు, పందులు, టర్కీ కోళ్లు, బాతులే కీలకంగా మారనున్నాయని ఎఫ్ఏఓ తేల్చిచెప్పింది.

### 67% వెజ్ ప్రొటీనే!

ప్రపంచ ప్రజలకు ఆహార ధాన్యాలు, పప్పుదినుసులు, సోయాబీన్స్, నూనెగింజలు, కూరగాయల ద్వారా 67% వెజ్ ప్రొటీన్ అందుతోంది. పాలు, మాంసం, గుడ్ల రూపంలో 33% జంతు ప్రొటీన్ సరఫరా అవుతోంది. ఈ జంతు ప్రొటీన్‌లో కోళ్లు/పక్షుల మాంసం, గుడ్ల ద్వారా 30%, పంటలతో పాటు ఆవులు, గేదెలు, మేకల రైతువారీ పెంపకం ద్వారా మరో 30%, పందుల పెంపకం ద్వారా 19%, బహిరంగ పచ?చక మైదానాల్లో మేత మేసే పశువుల ద్వారా మరో 12%, ఇతరత్రా 9% ప్రొటీన్ ఆహారం ఉత్పత్తి అవుతోంది.

# రూ.1.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## భైరవపాలెం, తీర్థాల మొండి గ్రామాల్లో పలు పనులకు ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ప్రారంభోత్సవాలు, భూమిపూజలు



ఐ.పోలవరం, మహి న్యూస్, అక్టోబర్ 9: కాకినాడ జిల్లా ఐ.పోలవరం మండలం పరిధిలోని భైరవ-పాలెం, తీర్థాల మొండి గ్రామాల్లో సుమారు రూ.1.40 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు శ్రీకారం చుట్టారు. భైరవపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని అగ్నికుల క్షత్రియ భైరవపాలెం, తీర్థాల మొండి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, రహదారుల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు పిస్సింగి ధర్మారావు, పిసంగి రాజు, రేకాడి మురళీకృష్ణ, మల్లాడి రాముడు, పాలెపు కామేష్, మల్లాడి తాతారావు తదితరులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం మాజీ లోక్‌సభ స్పీకర్, దివంగత నేత జీఎంసీ బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తీర్థాల మొండి గ్రామంలో రిలయన్స్ నిధులు సుమారు రూ.70 లక్షలతో నిర్మించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదే గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో స్మశానవాటికకు రహదారి నిర్మాణం చేపట్టేందుకు భూమిపూజ చేశారు. భైరవపాలెం గ్రామంలోనూ రూ.20 లక్షలతో స్మశానవాటికకు రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రెండు గ్రామాల ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించే లక్ష్యంతో సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబురాజు, కూటమి నాయకులు దాట్ల పృథ్వీరాజ్, గాదిరాజు బుచ్చికృష్ణంరాజు, పెనుమత్స శరత్‌రాజు, వాడరేవు వీరబాబు, మల్లాడి వరదరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హృదయ మండలము...

### కమలేష్ పటేల్ దాజి..



కన్నా మహి న్యూస్ అక్టోబర్ 9.: సాధారణంగా ప్రజలు గుండె అంటే కేవలం మాంసము, రక్తంలతో తయారైన అవయవమని మాత్రమే భావిస్తారు. గుండె అనే భావన మనసులోకి వచ్చినప్పుడల్లా, పైన చెప్పిన వాటితో తయారైన గుండె ఉన్న ప్రదేశాన్నే వారు గుర్తిస్తారు. హృదయ మండలాన్ని దాని విస్తృతార్థంలో అర్థం చేసుకోవడానికి ఇది ఒక ప్రధాన పరిమితి. ఇది వాస్తవానికి అంతర్గత, బాహ్య ప్రపంచంలోని సమస్తాన్నీ తనలో ఇముడ్చుకున్న ఒక అపరిమితమైన విరాట్ మండలం. 'ఆదిమ మనస్సు' తర్వాత ఉనికిలోకి వచ్చిన సమస్తమూ ఈ హృదయ మండలానికి చెందినవే. అన్ని పద్మాలు లేదా 'చక్రాలు' దీని పరిధిలోనే అమరి ఉన్నాయి. మరో మాటలో చెప్పాలంటే, వాటిని ఈ మహత్తర మండలంలో ఒక భాగంగా పేర్కొనవచ్చు. మానవుని ఉన్నతికి సంబంధించిన దశలన్నీ దీనిలోనే దాగి ఉన్నాయి. అత్యున్నత చైతన్యం ఇక్కడే నెలకొని ఉంది. 'సుషుప్తి' కూడా ఇందులో ఒక భాగమే. మనమందరం ఆ మండలంలో నీటిపై తేలియాడే బాతులవలె ఆడుకుంటున్నాము. 'దివ్య లోకపు' ముక్త జీవులతో సంభాషణలు సాగించే స్థాయి ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. వ్యక్తిగత మనస్సు ఈ మండలంలోనే తన పాత్రను పోషిస్తుంది. ఇది భగవంతుని ప్రధాన జీవనాడి. దీని గుండా ప్రయాణించకుండా మనం భగవంతుడిని చేరుకోలేము. నారదుడు ఈ మండలంలోనే తన నాదాన్ని/గానాన్ని వినిపిస్తున్నాడు." 'సుషుప్తి': చైతన్యానికి సంబంధించిన నాలుగు స్థితులలో ఇది ఒకటి. ఇది గాఢ నిద్ర స్థితిని సూచిస్తుంది, ఇక్కడ మనిషికి ఎటువంటి కలలూ రావు. ఈ మానసిక స్థితిని పొందినప్పుడు, మనిషి తనను తాను మరచిపోయిన స్థితిలో ఉన్నప్పటికీ, భగవంతునితో అత్యంత సన్నిహితమైన అనుసంధానాన్ని కలిగి ఉంటాడు.

### గాయపడిన హెడ్ కానిస్టేబుల్‌కు ఎస్పీ పరామర్శ..

# త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష!

### వైద్యులతో ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. పోలీసు సిబ్బందికి అండగా ఉంటామని భరోసా



దుర్గి, అక్టోబర్ 9 (మహి న్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న దుర్గి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ హెచ్‌సీ 577 జె. నరసింహారావును పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహల్లి పరామర్శించారు. నరసరావుపేటలోని గజ్జల బ్రహ్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లిన ఎస్పీ, చికిత్స పొందుతున్న నరసింహారావును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. నరసింహారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సేవలు పొందుతూ తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని, ఆపద సమయంలో సిబ్బందికి అండగా ఉంటామని ఎస్పీ భరోసా కల్పించారు.

# శ్రీ లక్ష్మీ అమ్మవారి సేవలో జూలకంటి..!

### శరన్నవరాత్రుల ఉత్సవాలపై సమీక్ష..!



దుర్గి అక్టోబర్ 9: (మహి న్యూస్): అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రానున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు లింగా బ్రహ్మయ్య,మునిగోటి సత్యానారాయణ, యాగంటి వెంకటేశ్వర్లు, గరిణే రమేష్, యాగంటి నరేష్, కొమెరా దుర్గారావు, జక్కా రమేష్, వలి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధంకండి..!

### దుర్గి మండల నాయకులకు ముఖాముఖి..!



దుర్గి అక్టోబర్ 9: (మహి న్యూస్ ): 2024 సాధారణ ఎన్నికల్లో చూపించిన స్ఫూర్తితోనే రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి విజయం కోసం కలిసి పని చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం కూటమి పార్టీల శ్రేణులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని కోరారు. సమిష్టిగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించి.., కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. కూటమి పార్టీల గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిగోటి సత్యానారాయణ, పులి హరి, యాగంటి నరేష్, కొమెర దుర్గారావు, జక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "జగన్మాత దివ్య దర్శన్" టికెట్లను విడుదల చేసిన ఈవో వి.కె. శీనా నాయక్

### 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా అక్టోబర్ 11, 12, 13 తేదీల టికెట్లు అందుబాటులోకి



ఇంద్రకీలాద్రి, మహి న్యూస్, అక్టోబర్ 9 : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఈనెల 11వ తేదీ నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులు ఎలాంటి సిఫార్సులు లేకుండా నేరుగా అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రవేశపెట్టిన "జగన్మాత దివ్య దర్శన్" ప్రత్యేక టికెట్ల కోటాను ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ శుక్రవారం మధ్యాహ్నం 02:00 గంటలకు అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల తొలి మూడు రోజులైన అక్టోబర్ 11, 12, 13 తేదీలకు సంబంధించిన టికెట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ (9552300009) ద్వారా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మూలా నక్షత్రం రోజు మినహాయించి అన్ని రోజులకు విడతల వారీగా దర్శనం టిక్కెట్లు విడుదల చేస్తామని ఈవో తెలిపారు.

**"జగన్మాత దివ్య దర్శన్" విశేషాలు ఢ సౌకర్యాలు:**

టికెట్ రుసుము ఢ ఉచిత రవాణా: ఈ టికెట్ ధర రూ. 1,000/- గా నిర్ణయించారు. 'మన మిత్ర' వాట్సాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులను కుమ్మరిపాలెం సెంటర్ వద్ద గల టిటిడి స్థలం నుండి దేవస్థానం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల ద్వారా ఉచితంగా కొండపైకి చేరవేస్తారు. ముఖ మండప దర్శనం: కొండపైకి చేరుకున్న భక్తులను ఓం టర్నింగ్ వద్ద గల ప్రత్యేక క్యూలైన్ ద్వారా అనుమతించి, ఆలయ అంతర్భాగంలోని ముఖ మండపం (బంగారు వాకిలి) నుండి శ్రీ జగన్మాత కనకదుర్గ అమ్మవారిని అత్యంత సమీపంగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తారు. సులభతరమైన బుకింగ్: భక్తులు తమ మొబైల్ ఫోన్లలో 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా కొన్ని నిమిషాల్లోనే సులభంగా తమ టికెట్లను రిజర్వ్ చేసుకోవచ్చు. ఈ సదుపాయాన్ని వినియోగించుకుని సామాన్య భక్తులు ముందస్తుగా టికెట్లు నమోదు చేసుకోవాలని, ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నిర్దేశిత సమయంలో విచ్చేసి సౌకర్యవంతంగా అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఈవో వి.కె. శీనా నాయక్ కోరారు. రూ. 500/-, 300/-, 100/- టిక్కెట్లు రద్దు చేసి ఉదయం 4 నుండి రాత్రి 11 వరకు 4 క్యూ లైన్లు ద్వారా అందరికి ఉచిత దర్శనం ఏర్పాటు చేసినట్లు, స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు ఉదయం 6 నుండి 8 వరకు, మళ్ళీ రాత్రి 7.45 నుండి 9.45 వరకు రూ. 1000/- టికెట్ దర్శనం కేవలం 4 గంటలే ఉంటుండగా,జగన్మాత దివ్య దర్శన్ ద్వారా ఏ సిఫార్సు లేకుండా సామాన్య భక్తులకు 8 గంటలపాటు రూ. 1000/- టికెట్ పై ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు.

# యానాం రెవెన్యూ కార్యాలయాల్లో అధికారుల తీరుపై ప్రజల ఆవేదన!

### ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలి.. అధికారులకు పరిపాలనాధికారి శివరాజ్ మీనా హెచ్చరిక




యానం, మహి న్యూస్ అక్టోబర్ 9: ప్రభుత్వ సేవల కోసం, తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల కొందరు రెవెన్యూ అధికారులు, దిగువ స్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు కనీస మర్యాద ఇవ్వకుండా, చిన్నచిన్న పనుల కోసం సైతం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, యానాం దరియాలతిప్ప గ్రామానికి చెందిన లంకె జాన్ ఇటీవల తన తమ్ముడితో కలిసి వారి తండ్రి పెన్షన్‌కు సంబంధించి అభ్యర్థన చేసేందుకు అవసరమైన పత్రాలతో అధికారుల వద్దకు వెళ్లినట్లు తెలిపారు. అయితే, తమ పత్రాలను చించివేసి,



ఇష్టానుసారంగా మాట్లాడారని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని యానాం పరిపాలనాధికారి శివరాజ్ మీనా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సంబంధిత అధికారులను పిలిపించి మందలించినట్లు తెలిసింది. ప్రజలతో మమేకమై, మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని, వారి సమస్యలను సానుకూలంగా విని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పరిపాలనాధికారి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇకపై ప్రజల నుంచి అధికారుల పనితీరు, సిబ్బంది వ్యవహారశైలిపై ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని హెచ్చరించినట్లు సమాచారం. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన అధికారులు, సిబ్బంది వారి పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ళి10/9, 8:11 ౖవీరి దీఖజీజీ× ఖుఙ్రా×రాజు×: యానాం రెవెన్యూ కార్యాలయాల్లో అధికారుల తీరుపై ప్రజల ఆవేదన!

### ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలి.. అధికారులకు పరిపాలనాధికారి శివరాజ్ మీనా హెచ్చరిక

యానం, మహి న్యూస్ అక్టోబర్ 9: ప్రభుత్వ సేవల కోసం, తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల కొందరు రెవెన్యూ అధికారులు, దిగువ స్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు కనీస మర్యాద ఇవ్వకుండా, చిన్నచిన్న పనుల కోసం సైతం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, యానాం దరియాలతిప్ప గ్రామానికి చెందిన లంకె జాన్ ఇటీవల తన తమ్ముడితో కలిసి వారి తండ్రి పెన్షన్‌కు సంబంధించి అభ్యర్థన చేసేందుకు అవసరమైన పత్రాలతో అధికారుల వద్దకు వెళ్లినట్లు తెలిపారు. అయితే, తమ పత్రాలను చించివేసి, ఇష్టానుసారంగా మాట్లాడారని ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని యానాం పరిపాలనాధికారి శివరాజ్ మీనా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సంబంధిత అధికారులను పిలిపించి మందలించినట్లు తెలిసింది. ప్రజలతో మమేకమై, మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని, వారి సమస్యలను సానుకూలంగా విని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పరిపాలనాధికారి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇకపై ప్రజల నుంచి అధికారుల పనితీరు, సిబ్బంది వ్యవహారశైలిపై ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని హెచ్చరించినట్లు సమాచారం. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన అధికారులు, సిబ్బంది వారి పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు దయ, లంకె జాన్, సురేష్ వర్మ,దాసరి శ్రీనివాస్,సోషల్ మీడియా ఇన్ఫ్లెన్సర్ వినయ్. పాల్గొన్నారు.

# జల సంక్షోభం... త్వరలో మన దేశంలోనూ

కన్నా మహి న్యూస్ అక్టోబర్ 9.: దక్షిణాఫ్రికా రాజధాని కేప్ టౌన్ ప్రపంచంలోనే మొదటి నీటి రహిత నగరంగా ప్రకటించబడింది. (బెంగళూరు తదుపరిది అనిపిస్తుంది) అక్కడ స్నానం చేయడం నిషిద్ధం. 10 లక్షల మందికి కనెక్షన్లు నిలిపివేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. భారతదేశంలో పెట్రోల్ పంపులకు వెళ్లి పెట్రోల్ కొనుగోలు చేసే విధంగా, కేప్ టౌన్‌లో నీటి ట్యాంకర్లు ఉంటాయి, ఇక్కడ 25 లీటర్ల నీరు అందుబాటులో ఉంటుంది, ఎక్కువ నీరు లేదా దోచుకునే నీటిని అడిగే వారితో వ్యవహరించడానికి పోలీసులు మరియు సైన్యం సిబ్బందిని నియమించారు, ప్రపంచంలోని ఈ విచారకరమైన ప్రయాణం చివరికి ఎవరికైనా వస్తుంది, కాబట్టి నీటిని పొదుపుగా వాడండి. నీటిని వృధా చేయడం ఆపండి లాతూర్ (మహారాష్ట్ర)కి రైలు ద్వారా నీటిని పంపడం కూడా మనం చూశాం. ప్రపంచంలోని నీటిలో కేవలం 2.7% మాత్రమే తాగదగినది.

గ్రూప్ సభ్యులకు విజ్ఞప్తి !!

సమీపంలోని అన్ని డ్యామ్‌లలో నీటిమట్టం తగ్గుముఖం పట్టడంతో భూగర్భ జలాలు మరింత లోతుకు చేరుకున్నాయి.



బాధ్యతాయుతమైన పౌరుడిగా నీటి వృథాను అరికట్టడం ద్వారా నీటిని ఆదా చేస్తాం. మీరు దీన్ని సులభంగా చేయవచ్చు.:-

రోజూ కారు/బైక్‌ని కడగకండి.

ప్రాంగణం / మెట్లు / నేల కడగడం మానుకోండి లేదా వాషింగ్‌లో కనీసం నీటిని వాడండి.

కుళాయిని నిరంతరం ఆన్ చేయవద్దు..

అనేక ఇతర మంచి చర్యలు చేయడం ద్వారా నీటిని ఆదా చేయండి.

ఇంట్లో కారుతున్న కుళాయిని సరి చేయండి.

చెట్టు కుండలో కనీస నీటిని ఉంచండి.

రోడ్డుపై నీళ్లు చల్లవద్దు

కలిసికట్టుగా ఈ సంక్షోభాన్ని ఎదుర్కొందాం.

వీటికి కారణం మనమే

1 చెరువులను పూడ్చి యిళ్ళనిర్మాణం

2,అడవులను నరకడం

3,నీటిని వృధాచేయడం

4,పృకృతి ని బాధపెట్టడం

యికనైనా మారదాం ప్రతి వ్యక్తి 1 మొక్క నాటుదాం ప్రకృతిని కాపాడుకుందాం

జల వనరులను కాపాడుకుందాం

# మానసిక వైకల్యం ఉన్నవారికి ఉచిత న్యాయ సహాయం

### హక్కులకు భంగం కలిగించకూడదు.. గౌరవంగా చూడాలి

### ప్రభుత్వ పథకాలు అందకపోయినా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు




గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెదకాకాని లోని లీమా డెఫ్ అండ్ ఎంఆర్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ ఈ కార్యక్రమంలో పాల్గొని మానసిక అనారోగ్యం, మేధోపరమైన వైకల్యం ఉన్నవారికి అందించే ఉచిత న్యాయ సహాయం, న్యాయపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. మానసిక వైకల్యం ఉన్నవారికి ఆహారం, వసతి, వైద్యం, పింఛన్లు వంటి సదుపాయాలు అందుతున్న తీరును పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందకపోయినా, ఇతర సమస్యలు ఎదురైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. వైకల్యం ఉన్నవారి పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వారిని కించపరచకూడదని, వారి హక్కులకు భంగం కలిగించరాదని సూచించారు. జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది కట్ట కాళిదాసు, పాఠశాల ప్రిన్సిపాల్ జెడ్. నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లాలో రూ.45.32 కోట్లతో 575 పల్లె పండగ పనులు

### 217 సిమెంట్ రోడ్లు, 10 గ్రావెల్ రోడ్లు, 3 బీటీ రోడ్లు

### 345 పశువుల శాలల నిర్మాణానికి నిధులు మంజూరు

### పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ సాయికాంత్ వర్మ




గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): గుంటూరు జిల్లాలో పల్లె పండగ కార్యక్రమం కింద రూ.45.32 కోట్లతో 575 పనులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. శుక్రవారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పనుల పురోగతిపై సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైన పనుల్లో 217 సిమెంట్ రోడ్లు, 10 గ్రావెల్ రోడ్లు, 3 బీటీ రోడ్లు, 345 పశువుల శాలలు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. నియోజకవర్గాల వారీగా మంజూరైన పనులు, నిధుల వివరాలు ఇలా ఉన్నాయి. మంగళగిరి నియోజకవర్గంలో రూ.8.22 కోట్లతో 56 పనులు, పొన్నూరులో రూ.9.52 కోట్లతో 126 పనులు, ప్రత్తిపాడులో రూ.9.18 కోట్లతో 188 పనులు, తాడికొండలో రూ.8.84 కోట్లతో 137 పనులు, తెనాలిలో రూ.9.56 కోట్లతో 95 పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టిన ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
ఉమ్మడి గుంటూరు జిల్లా
శనివారం - 10 - అక్టోబర్ - 2026

## దుర్గి మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### గ్రామాల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు..

### పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు సాయంత్రం 5 గంటల వరకు నిలిపివేత



దుర్గి అక్టోబర్ 09:(మహి న్యూస్ ): దుర్గి మండలంలోని 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు, సోలార్ ప్లాంట్లకు సంబంధించి నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు పనుల నేపథ్యంలో రేపు (అక్టోబర్ 10) రెండో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని దుర్గి విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్ జి. సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా దుర్గి పారిశ్రామిక వినియోగదారులకు, జంగమేశ్వరపాడు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, మరమ్మతులు, నూతన లైన్ల ఏర్పాటు పనులకు సహకరించాలని సహాయ ఇంజినీర్ జి. సీతారాం కోరారు.

## మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్‌లో జానీ బాషా సందడి

### క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం



మాచర్ల అక్టోబర్ 9: (మహి న్యూస్): మాచర్ల పట్టణంలోని ఎస్‌కేబీఆర్ మైదానంలో ఉత్సాహభరితంగా కొనసాగుతున్న మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం నిర్వహించిన 18వ మ్యాచ్‌కు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి షేక్ జానీ బాషా ముఖ్య అతిథిగా హాజరై టాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, మండవ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ రవి క్రీడల అభివృద్ధికి చేస్తున్న కృషిని, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను జానీ బాషా అభినందించారు. క్రీడా పోటీల నిర్వహణతో పాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రమశిక్షణ, స్నేహభావం, ఐక్యతను పెంపొందించడంలో ఇలాంటి క్రీడా వేదికలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. క్రికెట్ ద్వారా యువతను ఏకం చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడం ఎంపీఎల్ ప్రత్యేకత అని కొనియాడారు. మండవ రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రీమియర్ లీగ్ మాచర్ల ప్రాంత యువతకు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. క్రీడలతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత ఆశయాలపై ప్రేరణ కల్పించాలి

### విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

### బడి బయట పిల్లలు ఉండకూడదు: జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ



గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): విద్యార్థుల్లో ఉన్నత ఆశయాల సాధనపై నమ్మకం కల్పిస్తూ, వారిని ప్రేరేపించేలా ఉపాధ్యాయులు బోధన అందించాలని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్



శ్రీవాస్తవ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం వందకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను షైనింగ్ స్టార్స్, రైజింగ్ స్టార్స్‌గా గుర్తించి, రైజింగ్ స్టార్స్‌ను షైనింగ్ స్టార్స్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రేరణ కల్పించాలని సూచించారు. ప్రేరణాత్మక కథలు, ఉపాధ్యాయుల అనుభవాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలని తెలిపారు. ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని పర్యవేక్షిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా బోధన అందించాలని ఆదేశించారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీల నుంచి ప్రాథమిక పాఠశాలలకు, అక్కడి నుంచి ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థుల చేరికలను పర్యవేక్షించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత లేకుండా చూడాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో తరగతులు నిర్వహించకూడదని స్పష్టం చేశారు. అలాంటి భవనాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆటిజం కేంద్రాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని, పీఎం శ్రీ పాఠశాలల్లో పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా మాట్లాడుతూ, వెనుకబడిన విద్యార్థులను బ్లూమింగ్ స్టార్స్‌గా గుర్తించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు ఆటిజం కేంద్రాల్లో రెండు పూర్తయ్యాయని, మరో రెండు ఈ నెలాఖరులోగా పూర్తవుతాయని వివరించారు. శిథిలావస్థలో ఉన్న ఎనిమిది తరగతి గదులను తొలగించామని, మరో 84 గదులను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక టెట్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### ఈ నెల 11 నుంచి 15 వరకు పరీక్షలు

### 6 కేంద్రాల్లో 3,398 మంది అభ్యర్థులు హాజరు

### దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి: జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ



గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష (స్పెషల్ టెట్)ను జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ రెండు సెషన్లలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో 3,398 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వారిలో 154 మంది దివ్యాంగులు ఉన్నట్లు తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం పేరేచర్లలోని ఇయాన్ డిజిటల్ ఐడీజెడ్‌లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, రవాణా, పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన ప్రత్యేక సదుపాయాలు, వైద్య సహాయం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ తగిన భద్రత కల్పించాలని తెలిపారు. జిల్లాలో పేరేచర్లలోని ఇయాన్ డిజిటల్ ఐడీజెడ్, వట్టిచెరుకూరులోని ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, చేబ్రోలులోని ఆర్వీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ప్రత్తిపాడులోని మిట్టపల్లి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, వట్టిచెరుకూరులోని మల్లినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల, మల్లినేని పెరుమాళ్లు ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకుని నిబంధనలు పాటించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత ఆశయాలపై ప్రేరణ కల్పించాలి

### విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

### బడి బయట పిల్లలు ఉండకూడదు:

### జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవలి

గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): విద్యార్థుల్లో ఉన్నత ఆశయాల సాధనపై నమ్మకం కల్పిస్తూ, వారిని ప్రేరేపించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన పలు అంశాలపై



దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం వందకు చేరాలని అన్నారు. విద్యార్థులను షైనింగ్ స్టార్స్, రైజింగ్ స్టార్స్‌గా గుర్తించామని, రైజింగ్ స్టార్స్‌ను షైనింగ్ స్టార్స్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రేరణ కల్పించాలని సూచించారు.



ప్రేరణాత్మక కథనాలు, ఉపాధ్యాయుల అనుభవాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలని చెప్పారు. ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని పర్యవేక్షిస్తూ, వారి మానసిక స్థితికి అనుగుణంగా బోధన అందించాలని ఆదేశించారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీల నుంచి ప్రాథమిక పాఠశాలలకు, అక్కడి నుంచి ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థుల చేరికలను పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత లేకుండా చూడాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో తరగతులు నిర్వహించకూడదని స్పష్టం చేశారు. అలాంటి భవనాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఆటిజం కేంద్రాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని, పీఎం శ్రీ పాఠశాలల్లో పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా మాట్లాడుతూ, వెనుకబడిన విద్యార్థులను బ్లూమింగ్ స్టార్స్‌గా వర్గీకరించి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు ఆటిజం కేంద్రాల్లో ఇప్పటికే రెండు పూర్తయ్యాయని, మరో రెండు ఈ నెలాఖరులోగా పూర్తవుతాయని వివరించారు. శిథిలావస్థలో ఉన్న ఎనిమిది తరగతి గదులను తొలగించామని, మరో 84 గదులను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక టెట్‌కు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### ఈ నెల 11 నుంచి 15 వరకు పరీక్షలులి

### 6 కేంద్రాల్లో 3,398 మంది అభ్యర్థులు హాజరులి

### వ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి: జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవలి

గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష (స్పెషల్ టెట్)ను జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 3,398 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వారిలో 154 మంది దివ్యాంగులు



ఉన్నారని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం పేరేచర్లలోని ఇయాన్ డిజిటల్ ఐడీజెడ్‌లో కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, రవాణా, పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన ప్రత్యేక సదుపాయాలు, వైద్య సహాయం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో పేరేచర్లలోని ఇయాన్ డిజిటల్ ఐడీజెడ్, వట్టిచెరుకూరులోని ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, చేబ్రోలులోని ఆర్వీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ప్రత్తిపాడులోని మిట్టపల్లి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, వట్టిచెరుకూరులోని మల్లినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాల, మల్లినేని పెరుమాళ్లు ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని, పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకుని నిబంధనలను పాటించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంపై వైసీపీ అణచివేత ధోరణి..!

### ప్రాథమిక హక్కులను హరించి.. రాజ్యాంగం కూనీ..!

### మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి

దుర్గి అక్టోబర్ 9:(మహి న్యూస్): ప్రజాస్వామ్యంపై వైసీపీ అణచివేత ధోరణిని రాష్ట్ర ప్రజలు మరవరని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం మండల పరిధిలోని పర్యటించిన ఆయన, మీ భూమి.., మీ హక్కు పథకం ద్వారా రీ సర్వే లో ప్రభుత్వం మంజూరు చేసిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ముందుగా రాజానగరం గ్రామంలో రెవిన్యూ శాఖ అధికారులు నిర్వహించిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో 1215 పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. అనంతరం దుర్గి మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి వారి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1426 నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ నేపథ్యంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.., ప్రజలు వేసిన ఒక్క ఓటుతో ప్రజాప్రభుత్వం ఎన్నో



ప్రయోజనకరమైన కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. ఒక్క ఓటు సంక్షేమాన్ని ఇంటికి నడిపించింది.., వీధుల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించింది.., పచ్చని గ్రామాల్లో శాంతిని నెలకొల్పింది.., పట్టణాల్లో రౌడీలను తరిమికొట్టింది.., రక్తసిక్తంగా మారి వ్యవస్థను మార్చి.., అహింసా మార్గంలో ప్రగతిని సాధిస్తోంది.., విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి పెట్టుబడులు తెచ్చి.., ఉపాధి, ఉద్యోగావకాశాలను అందిస్తోందని జూలకంటి పునరుద్ఘాటించారు. జగన్ రెడ్డి దోపిడికి కాదేది అనర్హం అన్నట్లు ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్ వ్యవహారంలో వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్, అమృత్ స్కీం ద్వారా తాగునీటి ప్రాజెక్టులు శరవేగంగా నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. త్వరలో వరకిపూడిశెల నిర్మాణ పనులకు భూమిపూజ జరుగుతోందని ధీమా వ్యక్తం చేశారు. కులాలు మతాలు మధ్య చిచ్చుపెట్టి, వేడుక చూడడం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి పరిపాటిగా మారిందని దుయ్యబట్టారు. ప్రాథమిక హక్కులను హరించి.. రాజ్యాంగం కూనీ చేసిన వైసీపీని స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు, మాచర్ల నియోజకవర్గం తాను ప్రగతి కోసం పాటుపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు నిమ్మల శ్రీనివాసరావు, కూటమి పార్టీల నాయకులు యాగంటి మల్లికార్జునరావు, లింగా బ్రహ్మయ్య, మునిగోటి సత్యనారాయణ, జానికీ రామయ్య, పులి హరి, రుద్రాల రవి, తోటకూర శ్రీనివాసరావు,జక్కా రమేష్, వలి, ఆదినారాయణ, హనుమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హక్కులు, విద్యపై అవగాహన కల్పించాలి

### బాల్య వివాహాల నివారణకు సమష్టిగా కృషి చేయాలి

### అంతర్జాతీయ బాలికా దినోత్సవంలో అధికారులు

గుంటూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): బాలికల హక్కుల పరిరక్షణ, విద్య, ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు బాల్య వివాహాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి



చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరు అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ జూనియర్ కాలేజీ ఫర్ గర్ల్స్‌లో జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ రైట్స్ అడ్వకేసీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత అధికారి పి.పి.జి. ప్రసూన మాట్లాడుతూ బాల్య వివాహాలను అంతం చేయాలని, బాలికల విద్యపై పెట్టుబడి




పెంచాలని సూచించారు. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష, వేధింపులను నివారించి, వారికి అన్ని హక్కులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై కూడా అవగాహన కల్పించారు. గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ అధికారి జె. వాణి మాట్లాడుతూ బాలికల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ, వారి భవిష్యత్తు అభివృద్ధికి కుటుంబాలు, సమాజం



సహకరించాలని కోరారు. బాలలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీసు అత్యవసర నంబర్ 100, మహిళా హెల్ప్‌లైన్ 181, అత్యవసర సేవల నంబర్ 112ను సంప్రదించాలని సూచించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ. శ్రీవల్లి మాట్లాడుతూ బాలికలను అబ్బాయిలతో సమానంగా పెంచాలని, విద్య, పోషణ, వైద్యం, రక్షణ వంటి అంశాల్లో సమాన అవకాశాలు కల్పించాలని తెలిపారు. బాలికలకు విద్య అందించడం ద్వారా బాల్య వివాహాలను తగ్గించడంతో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు మార్గం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నగరంపాలెం పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె. తరంగిణి మాట్లాడుతూ బాలికలు సామాజిక మాధ్యమాలను ఉపయోగించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో స్నేహం చేయకూడదని, కొత్త యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకునే ముందు తల్లిదండ్రులతో చర్చించాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్. విజయ్ కుమార్ బాల్య వివాహాల నిషేధ చట్టం, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ టి. శ్రీవాణి, సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ విమలా మేరీ, మెడికల్ ఆఫీసర్ ప్రియాంక, లేబర్ ఆఫీసర్ ఎం. మాధురి, కోఆర్డినేటర్ జి. వెంకటేష్, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కె. శాంతి భూషణ గోపి తదితరులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com


## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన జిల్లా యూత్ వింగ్ సెక్రటరీ కొంగాటం జగదీష్



చిత్తూరు జిల్లా/ బంగారుపాళ్యం మహి న్యూస్ అక్టోబర్ 9.: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తగ్గువారి పల్లి పంచాయతీకి చెందిన యువ నాయకుడు జిల్లా యూత్ వింగ్ సెక్రటరీ కొంగాటం జగదీష్ గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలసి పుష్పగుచ్చం అందించి తనకు జిల్లా యూత్ వింగ్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. 2029 వ సంవత్సరంలో జరిగే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీకి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని యువతను బలోపేతం చేసి వైఎస్ఆర్సిపి పార్టీకి కృషి చేస్తామని తెలిపారు.

## మానసిక ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది

### మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలి
### మానసిక సమస్యల పట్ల అపోహలు వీడాలి
### – జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి




ఐరాల, అక్టోబర్ 9: (మహి న్యూస్): మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, మానసిక ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, పరీక్షల భయం, ఒంటరితనం వంటి కారణాలతో చాలామంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన సమయంలో వైద్యులు లేదా మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. తగినంత నిద్ర,





సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, ధ్యానం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చెప్పారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మనసులోని భావాలను పంచుకోవడం కూడా ఎంతో ఉపయోగకరమన్నారు. మానసిక సమస్యలతో బాధపడేవారిని విమర్శించకుండా ప్రేమతో, ఆప్యాయతతో ఆదరించాలని సూచించారు. మానసిక సమస్యలతో బాధపడటం బలహీనత కాదని, అవసరమైనప్పుడు సహాయం కోరడం ధైర్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగశశిభూషణ్ రెడ్డి, వైద్యులు గిరి, షేక్ నూర్ అహ్మద్, పూర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో పింఛనుదారులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక సమావేశం

### పలు సంక్షేమ అంశాలపై అధికారులతో సమీక్ష
### వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచన
### పలు సంస్థల ప్రతినిధుల పాల్గొనడం

తిరుపతి, అక్టోబర్ 9: (మహి న్యూస్): తిరుపతి జిల్లాలో విభిన్న ప్రజావర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పింఛనుదారులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ వి. పుల్లారెడ్డి, ఆర్డీవో డి. రామ్మోహన్, జిల్లా సంక్షేమ కమిషనర్ యన్. అమరయ్య, ఎంఈఓ భాస్కర్ నాయక్‌తో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్, రాస్, పాస్ తదితర సంస్థల ప్రతినిధులు సంక్షేమ కార్యక్రమాల అమలు, వయోవృద్ధులకు అందాల్సిన సేవలు, సమస్యల పరిష్కారంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సమావేశంలో సూచించారు.

## ప్రియదర్శిని బాలవిహార్ లో ఘనంగా జరిగిన లేఖా రచన, స్టాంపుల ప్రదర్శన



(మహి న్యూస్ అక్టోబర్ 9 కొత్తపేట) : అక్టోబర్ 9వ తేదీ ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకొని మొబైళ్ళకు బానిసలవుతున్న నేటితరం పిల్లలలో ఉత్తరాలు రాసే అలవాటును పెంపొందిద్దామనే ఉద్దేశంతో స్థానిక ప్రియదర్శిని బాలవిహార్ యజమాన్యం తల్లిదండ్రులకు, పిల్లలకు ఇచ్చిన పిలుపు మేరకు దాదాపు 60 మంది పిల్లలు బంధువులకు ఉత్తరాలు రాసే కార్యక్రమానికి ఎంతో ఉత్సాహంగా హాజరయ్యారు. పిల్లలు వారి అమ్మమ్మలకు, నాయనమ్మలకు, తాతయ్యలకు, ఇతర బంధువులకు ఎంతో ఉత్సాహంతో ఉత్తరాలు రాయడమే కాకుండా ఉపాధ్యాయుల సహకారంతో అందరూ స్థానిక తపాలా కార్యాలయానికి వెళ్లి ఎంత





ఉత్సాహంతో పోస్ట్ బాక్స్ లో వేశారు. ఈ తరం పిల్లలకు ఇది ఒక కొత్త అనుభూతి అనీ ఈ కార్యక్రమం ద్వారా నేటి తరం పిల్లలలో దశాబ్దాల క్రితం నాటి ఉత్తరాల సంస్కృతీ పునరుద్ధరణకు పునాదులు వేసినట్టయిందని స్కూల్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు. తమ స్కూలు పిల్లలు మాత్రమే కాకుండా దేశంలోని పిల్లలందరూ కొన్ని




ప్రత్యేక సందర్భాలలో బంధుమిత్రులకు ఉత్తరాలు రాయడం అలవాటు చేసుకోవడం నేటి తరానికి చాలా అవసరం అని కరస్పాండెంట్ ఫిలాటలిస్ట్ అద్దంకి బుద్ధ చంద్ర దేవ్ అన్నారు. ఈరోజు ప్రపంచ తపాలా దినోత్సవం, రేపు భారత జాతీయ తపాలా దినోత్సవం, ఈరోజు నుండి 15వ తేదీ వరకు తపాలా వారోత్సవాలు. అన్నింటినీ పురస్కరించుకుని ఈ రోజును చిన్నారులకు ఉత్తరాలు ఎలా రాయాలో నేర్పడానికి, తపాలా వ్యవస్థ పట్ల, స్టాంపుల పట్ల, వాటి సేకరణ పట్ల ఒక ప్రత్యేకమైన అవగాహన కల్పించడానికి వినియోగించామని దేవ్ అన్నారు. ఐదు దశాబ్దాలుగా తాను సేకరించిన వివిధ తపాలా బిళ్ళలను ప్రదర్శనగా ఉంచి వాటిని గురించి పిల్లలకు ప్రత్యేకంగా వివరించారు. 1921లో రాయబడ్డ పోస్ట్ కార్డు, చార్లెస్ డయానా కుటుంబ కలర్ ఫోటోతో ఇంగ్లాండ్ లో విడుదలైన ఒకప్పటి పోస్ట్ కార్డు, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు విడుదలైన అనేక స్టాంపుల వివరాలతో తపాలా శాఖ ముద్రించిన పుస్తకాలు, కొన్ని ప్రత్యేక స్టాంపులతో పాటు విడుదల చేసిన ఫస్ట్ డే కవర్స్, హిస్టరీ బ్రోచర్స్ అనేకం ఈ ప్రదర్శనలో చోటుచేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో సోషల్ టీచర్ ఏ ఎస్ ఆర్ మూర్తి, మ్యాథ్స్ టీచర్ ఇరగవరపు ఇందు భార్గవి, తెలుగు పండిట్ బూసి నాని కుమారి, బయాలజీ టీచర్ కే అనూష ఇతర ఉపాధ్యాయినులు, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

### ఎన్నికల నిర్వహణకు 22 మంది నోడల్ అధికారుల నియామకం
### 622 పంచాయతీలు, 27 జెడ్పీటీసీ, 370 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల సన్నద్ధత



చిత్తూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని జిల్లా రెవెన్యూ అధికారి కే. మోహన్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల అధికారులతో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు



వంటి కనీస వసతులు కల్పించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ముందుగానే గుర్తించి, ఆర్డీవోలు, డీఎస్పీలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని అవసరమైన మేరకు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ అందించాలని, సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పోలీసు, రెవెన్యూ, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి 22 అంశాలకు నోడల్ అధికారులను నియమించినట్లు డీఆర్ఓ వెల్లడించారు. బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణ, రవాణా,



కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల ప్రచార వ్యయ పర్యవేక్షణ, సమాచార విభాగం నిర్వహణ వంటి బాధ్యతలను వారికి అప్పగించినట్లు తెలిపారు. ప్రతి అధికారి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 622 గ్రామ పంచాయతీలు, 27 జెడ్పీటీసీ, 370 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు నివేదికలు అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా బాధ్యతలు నిర్వహించాలని మోహన్ కుమార్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ బాబు, ఆర్డీవోలు అనుపమ, భవాని, శ్రీనివాస నాయుడు, కుప్పం ఆర్డీవో, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ సరఫరాలో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

### గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సమీక్ష
### ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ నమోదు చేయాలి




చిత్తూరు, అక్టోబర్ 9: (మహి న్యూస్): జిల్లాలో వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గ్యాస్ సిలిండర్ల సరఫరా, పంపిణీ, నిల్వలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల లభ్యత, వినియోగదారులకు సకాలంలో



సరఫరా, బుకింగ్‌లకు అనుగుణంగా డెలివరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సిలిండర్ల పంపిణీలో పారదర్శకత పాటించాలని, వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్యాస్ సరఫరాకు సంబంధించి జిల్లాలో ప్రగతి స్థిరంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం తగ్గిందని, రాష్ట్ర సగటు కంటే తక్కువగా ఉందని పేర్కొన్నారు. ఐవీఆర్ఎస్ ద్వారా వినియోగదారుల అభిప్రాయాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పౌరసరఫరాల అధికారులు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, గ్యాస్ ఏజెన్సీల సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని తెలిపారు. డెలివరీ సిబ్బంది వినియోగదారులతో మర్యాదగా మాట్లాడేలా చూడాలని, సబ్సిడీ జమ కాకపోవడం లేదా ఇతర సందేహాలపై ఏజెన్సీలకు వచ్చే వారికి సరైన సమాచారం



అందించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వలు, సరఫరా వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిబంధనలకు విరుద్ధంగా సిలిండర్ల విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగదారులకు నిర్ణీత నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా అందేలా సంబంధిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎల్. వెంకటరాముడు, సంబంధిత అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2047 నాటికి 50 శాతం పచ్చదనం లక్ష్యం

### తిరుపతి జిల్లాలో గ్రీనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు
### ఈ ఏడాది 53 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం
### మొక్కలు నాటడమే కాకుండా అవి చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలి: జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు




తిరుపతి, అక్టోబర్ 9: (మహి న్యూస్): తిరుపతి జిల్లాలో 2047 నాటికి 50 శాతం పచ్చదనాన్ని సాధించే లక్ష్యంతో జిల్లా గ్రీనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సంస్థ రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, రహదారులు--భవనాలు, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో జిల్లా హరితాభివృద్ధి సంస్థ తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వృక్ష సంపదను పెంచడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం, భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడం గ్రీనింగ్ కార్పొరేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రహదారుల వెంట మొక్కలు నాటడం, గ్రామీణ ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు, గృహాల పరిసరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ పార్కులు, బొటానికల్ గార్డెన్లు, పవిత్ర వనాలు, ఇతర హరిత ప్రదేశాలను అభివృద్ధి చేయడంతో




పాటు నాణ్యమైన మొక్కల ఉత్పత్తి, పంపిణీకి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మొక్కల నాటకం, పెరుగుదల, సంరక్షణను జియో ట్యాగింగ్, కృత్రిమ మేధస్సు, సమాచార సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల సమయంలో సాధ్యమైన చోట పెద్ద చెట్లను మరో ప్రాంతానికి తరలించి తిరిగి నాటే విధానాన్ని ప్రోత్సహిస్తామన్నారు. ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, పరిశ్రమలు, జాతీయ రహదారుల సంస్థల సమన్వయంతో పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, ఇతర చట్టబద్ధ వనరుల ద్వారా నిధులను సమీకరించి హరిత కార్యక్రమాలకు వినియోగిస్తామని వివరించారు. సోషల్ ఫారెస్ట్ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ మిషన్ హరితాంధ్రప్రదేశ్‌లో భాగంగా 2047 నాటికి 50 శాతం గ్రీన్ కవర్ సాధించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం తిరుపతి జిల్లాలో సుమారు 41 శాతం పచ్చదనం ఉందని, లక్ష్యాన్ని చేరుకోవడానికి మరో 70 వేల హెక్టార్ల మేర పచ్చదనాన్ని విస్తరించాల్సి ఉందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 53 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అటవీ శాఖకు చెందిన 11 నర్సరీల్లో సుమారు 8 లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రహదారుల వెంట, గ్రామ ఉమ్మడి భూముల్లో, కాలువ గట్లపై, కొండ ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో 300 కిలోమీటర్ల మేర రహదారుల వెంట మొక్కలు నాటాలని, ఐదేళ్లలో తీరప్రాంతాల్లో 3,350 హెక్టార్ల మేర హరితాభివృద్ధి చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. మిషన్ హరితాంధ్రప్రదేశ్ మొబైల్ యాప్ ద్వారా మొక్కల నాటకం, జియో ట్యాగింగ్, సంరక్షణ వివరాలను నమోదు చేసి పర్యవేక్షిస్తామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తామన్నారు. మొక్కలు నాటడంతో పాటు అవి చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి, డీడీ డీఐసీ జవహర్ బాబు, డిప్యూటీ సీఈఓ వెంకటనారాయణ, డీపీఓ సుశీలా దేవి, సీపీఓ రాజశేఖర్, తిరుపతి డీడీఓ గంగాభవాని, శ్రీకాళహస్తి డీడీఓ సుస్మిత, సూళ్లూరుపేట డీపీఓ రెడ్డెప్ప, ఉద్యానవన అధికారి శివకుమారి, ఆర్ అండ్ బీ ఎస్ఈ రాజానాయక్, వ్యవసాయ అధికారి ప్రసాదరావు, డ్వామా పీడీ మద్దిలేటి, నీటిపారుదల శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

### 'ఒక్క నెల-ఒక నియోజకవర్గం-నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో వినతుల స్వీకరణ

### అర్జీలను నిర్ణీత గడువులో పరిష్కరించాలి: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, అక్టోబర్ 9: (మహి న్యూస్): ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. 'ఒక్క నెల--ఒక నియోజకవర్గం--నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడబూరు మండల కేంద్రంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పెద్దకడబూరులోని చంద్రమ్మ భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు హాజరై రెవెన్యూ, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, గృహ వసతి, పింఛన్లు తదితర సమస్యలపై అర్జీలు అందజేశారు. వినతులను పరిశీలించి





సంబంధిత శాఖలకు పంపించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారి సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అరుణ దేవి, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బజారి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు కీలక సమాచారం

### అక్టోబర్ 10న బాండ్ల పరిశీలన, నమోదు

### సి. బెళగల్, జూపాడు బంగ్లా మండలాల బాధితులకు అవకాశం

### కర్నూలు జిల్లా పోలీసు కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో నమోదు కేంద్రం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మంత్రుల బృందం (అగ్రిగోల్డ్ బాధితుల సహాయ నిధి)
అగ్రిగోల్డ్ డిపాజిటర్లు, బాధితులు మరియు ఏజెంట్లకు ప్రజా సమాచారం
సి.ఐ.డి. ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు | తేదీ: 08-10-2026

పరిశీలనకు కేటాయించిన మండలాలు
09-10-2026 మరియు 10-10-2026
కర్నూలు జిల్లా - సి. బెళగల్ మండలం
నంద్యాల జిల్లా - జూపాడుబంగ్లా మండలం

పరిశీలన కేంద్రం మరియు వేళలు
సమయం: ఉదయం 10:00 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు
పరిశీలన: సి.ఐ.డి. పోలీసు అధికారులు

కర్నూలు, అక్టోబర్ 9: (మహి న్యూస్): అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన, నమోదు ప్రక్రియను అక్టోబర్ 10వ తేదీ శనివారం కొనసాగించనున్నట్లు సీఐడీ కర్నూలు విభాగం అడిషనల్ ఎస్పీ తెలిపారు. కర్నూలు జిల్లా సి. బెళగల్ మండలం, నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలాలకు చెందిన డిపాజిటర్లు, బాధితులు, నామినీలు, చట్టబద్ధ వారసులు, ఏజెంట్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కర్నూలు జిల్లా పోలీసు కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రంలో పత్రాల పరిశీలన, నమోదు చేపడతారు. సంబంధిత వ్యక్తులు తమకు వర్తించే ధ్రువీకరణ పత్రాలతో పాటు ఒరిజినల్ బాండ్లు లేదా రసీదులను పరిశీలనకు తీసుకురావాలి. సంతకం చేసిన రంగుల జిరాక్స్ ప్రతులు, ఇతర సంబంధిత పత్రాలను సమర్పించి నమోదు చేయించుకోవచ్చు. ఒరిజినల్ బాండ్లు అప్పగించాల్సిన అవసరం లేదు. పరిశీలన అనంతరం సమర్పించిన పత్రాల ప్రతులకు ధ్రువీకరణ రసీదు అందజేస్తారు. సంబంధిత మండలాల అగ్రిగోల్డ్ బాధితులు నిర్ణీత సమయంలో హాజరై తమ పత్రాల పరిశీలన, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ డే

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన గౌరు చరిత రెడ్డి

### పెండింగ్ సమస్యలను గడువులోగా పరిష్కరించాలి



నంద్యాల, అక్టోబర్ 10: (మహి న్యూస్): మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఊరట కలిగించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.



# కల్లూరు అర్బన్‌లో రూ.2.01 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### మూడు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు

### భూమి పూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కర్నూలు, అక్టోబర్ 10: (మహి న్యూస్): కల్లూరు అర్బన్ పరిధిలోని పలు వార్డుల్లో రూ.2.01 కోట్లకు పైగా నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం శిలాఫలకాలను ఆవిష్కరించారు. కల్లూరు అర్బన్ 41వ వార్డులోని అన్నా క్యాంటీన్, పరిమళ నగర్ వద్ద రూ.38 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 29వ వార్డులోని వివిఎస్ ఫంక్షన్ హాల్ రోడ్డు, మహమ్మద్ నగర్ ప్రాంతంలో రూ.50.93 లక్షలతో సీసీ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 19, 20, 21వ వార్డులకు సంబంధించి నందికొట్కూరు రోడ్డు, అపోలో ఫార్మసీ, చంద్రశేఖర్ నగర్ ప్రాంతాల్లో రూ.1.12 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ పనులతో ఆయా ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కే. శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రాఘవేంద్ర, జవ్వాజి గంగాధర్ గౌడ్, కిట్టు యాదవ్, మహేష్ గౌడ్, చాంద్ బాషా, వీరేంద్ర కుమార్, జనసేనకు చెందిన షబ్బీర్, రామకృష్ణ, మున్సిపల్ శాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంకాళమ్మ వారికి విశేష పూజలు



శ్రీశైలం, మహి న్యూస్, అక్టోబర్ 9 : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (09.10.2026) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకృతురాలైనా కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం, మహి న్యూస్, అక్టోబర్ 9 : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (09.10.2026) ఎ. భాగ్యలక్ష్మి మరియు వారి బృందం, కర్నూలు వారిచే గాత్రకచ్చేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ 'గాత్రకచ్చేరి' కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, కైలాసనాథ, భోశంభో....శివశంభో, భస్మభూషితాంగ, శంకరా చంద్రశేఖరా, శంకరా శివశంకరా తదితర గీతాలను, అష్టకాలను భాగ్యలక్ష్మి, పుష్పలీలావతి, గాయత్రి తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి వయోలిన్ సహకారం రమణయ్య, తబలా సహకారాన్ని వెంకటేశ్వర్లు అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంపై చర్చ



నంద్యాల జిల్లా/ఆళ్లగడ్డ, మహి న్యూస్ అక్టోబర్ 09: ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్‌లను ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, మార్కెట్ చైర్‌పర్సన్ మైలేరి సురేఖ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.





# అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికే చిత్తశుద్ధి

### రూ.80 లక్షలతో రెండు పార్కుల అభివృద్ధి పనులు పూర్తి



కర్నూలు, మహి న్యూస్, అక్టోబర్ 9: కర్నూలు నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. శుక్రవారం ఎల్ఐసీ కాలనీ పార్కు, వీనస్ కాలనీలోని జెండా పార్కులో రూ.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలోని 19 పార్కులను రూ.1.94 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీఈఈ కృష్ణలత తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 12న పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

### మునగలపాడు నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహణ పనులు

### ముందస్తుగా నీటిని నిల్వ చేసుకోవాలి: కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, అక్టోబర్ 9: (మహి న్యూస్): కర్నూలు నగరంలోని మునగలపాడు 15 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 12న పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం వెల్లడించారు. ఆయా ప్రాంతాల ప్రజలు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకుని సహకరించాలని సూచించారు. కల్లూరు పరిధిలో: ఆదిత్య నగర్, జయ సాయి విల్లాస్, రాధా నగర్, రేణుక నగర్, స్కంద హైబిస్కస్, లోటస్, బీసీ కాలనీ, లెప్రసీ కాలనీ, బోసిరెడ్డి కాలనీ, రాఘవేంద్ర నిలయం లైన్, సోమిశెట్టి కాలనీ, విష్ణు టౌన్‌షిప్, వసుంధర హోమ్స్, నాగేంద్ర నగర్, డబ్ల్యూఎస్ కాలనీ ఈఎల్ఎస్ఆర్, నిర్మల్ నగర్, డీ-మార్ట్ వెనుక ప్రాంతం, సుంకులమ్మ ఆలయం లైన్. కోడుమూరు నియోజకవర్గ పరిధిలో: విజయలక్ష్మి నగర్, సంతోష్ నగర్‌లో కొంత భాగం, రహమత్ నగర్, సమతా నగర్, ఉమర్ నగర్, బాబా ఆఫీసర్స్ కాలనీ, మారుతి రెసిడెన్సీ, మ్యాపుల్ హోమ్స్, మామిడాలపాడు, వసంత రెసిడెన్సీ, విజయ నగర్ కాలనీ, మసా మసీదు ప్రాంతం, కృష్ణారెడ్డి నగర్ ఈఎల్ఎస్ఆర్. కర్నూలు నియోజకవర్గ పరిధిలో: వాణిజ్య నగర్, బాబా బృందావన్ నగర్, రాజీవ్ నగర్, శిల్పా లైన్, చంద్ బేకరీ లైన్, విద్యా మందిరం పాఠశాల లైన్, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ లైన్. నీటి సరఫరా పునరుద్ధరించే వరకు ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్వహణ పనులు సజావుగా పూర్తయ్యేందుకు నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# కర్నూలు అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి

### రూ.80 లక్షలతో రెండు పార్కుల అభివృద్ధి పనులు పూర్తి

### పార్కులను ప్రారంభించిన మంత్రి టీ.జీ. భరత్



కర్నూలు, అక్టోబర్ 9: (మహి న్యూస్): కర్నూలు నగర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ. భరత్ తెలిపారు. శుక్రవారం ఎల్ఐసీ కాలనీ పార్కు, వీనస్ కాలనీలోని జెండా పార్కులో రూ.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తికావడంతో మంత్రి వాటిని ప్రారంభించారు. నగరంలోని 19 పార్కులను రూ.1.94 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే పలు పార్కుల్లో పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు.





పార్కుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీఈఈ కృష్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా దరఖాస్తుల పరిశీలన పక్కాగా చేపట్టాలి

### ఫారం 6, 7, 8 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

### ఎన్నికల అధికారులకు రోల్ అబ్జర్వర్ ప్రశాంతి సూచనలు



నంద్యాల, అక్టోబర్ 9: (మహి న్యూస్): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో దరఖాస్తుల పరిశీలన, రికార్డుల నిర్వహణలో ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటించాలని రోల్ అబ్జర్వర్, పునరావాసం, పునరావాస స్థాపన శాఖ సంచాలకురాలు ప్రశాంతి సూచించారు. శుక్రవారం డోన్ నియోజకవర్గంలో పర్యటించిన ఆమె ఓటర్ల జాబితాకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా అందిన దరఖాస్తులను, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ధ్రువీకరించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రికార్డుల నిర్వహణ ప్రక్రియను సమీక్షించారు. రికార్డుల్లో ఉన్న లోటుపాట్లను గుర్తించి సరిదిద్దాలని సంబంధిత ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు)కు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన ఆధారాలతో రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డీఓ నరసింహులు, సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్ఓలు) తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రాల్లోనే సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు నిర్మించాలి

### ప్రజా హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చోడి ఆదినారాయణ డిమాండ్



విజయనగరం, మహిన్యూస్, అక్టోబర్ 09: రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను నిర్మించాలని ప్రజా హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చోడి ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఏ దేశ అభివృద్ధికైనా, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకైనా విద్యా విధానమే ప్రధానమని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రాన్ని యూనిట్‌గా తీసుకుని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశ పరీక్షలతో పాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ అందించాలని కోరారు. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియమించి, అవసరమైన అన్ని వసతులు కల్పిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడంతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. హాస్టళ్లు, పాఠశాలలు జిల్లా కేంద్రాల్లో ఉండటం వల్ల సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుంటుందని అన్నారు. ప్రస్తుత కార్పొరేట్ విద్యా విధానానికి దీటుగా ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలు, నైపుణ్యాభివృద్ధిలో ప్రత్యేక శిక్షణ అందించాలని పేర్కొన్నారు. నైపుణ్యాలతో కూడిన విద్యా విధానం ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు, దేశ ప్రగతి ఆధారపడి ఉంటాయని చోడి ఆదినారాయణ స్పష్టం చేశారు.

# అడవిపాలెం-శంకరగుప్తం డ్రైనేజీ పనులు వేగవంతం

### ముంపు నుంచి కొబ్బరి తోటలు, పంట పొలాల రక్షణకు చర్యలు



రాజోలు, మహి న్యూస్, అక్టోబర్ 09: అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అడవిపాలెం--శంకరగుప్తం మధ్య ఉన్న ఉప్పు కాలువలో పూడికతీత పనులు శరవేగంగా సాగుతున్నాయి. వరదల సమయంలో కాలువ నీరు కొబ్బరి తోటలు, పంట పొలాల్లోకి చేరి రైతులకు నష్టం కలిగిస్తున్న సమస్యకు పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సమస్యను రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నిమ్మల రామానాయుడు ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించడంతోపాటు రక్షణ గట్లు నిర్మించాలని ప్రణాళిక రూపొందించారు. ఈ పనుల కోసం కూటమి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించింది. ఇందులో భాగంగా కాలువలో పూడికతీత, గట్ల నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. పూడిక తొలగింపుతో నీటి ప్రవాహం మెరుగుపడి, వరదల సమయంలో పంట పొలాలు, కొబ్బరి తోటలు ముంపునకు గురికాకుండా ఉంటాయని రైతులు ఆశిస్తున్నారు. రైతుల దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి, ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. శంకరగుప్తం నుంచి బట్టేలంక వెళ్లే మార్గంలోని శిథిలావస్థకు చేరిన వంతెనను కూడా పరిశీలించి, మరమ్మతులు లేదా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.





## జమ్మలమడుగులో 6 విద్యుత్ చెత్త సేకరణ వాహనాలు ప్రారంభం

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో కార్యక్రమం ప్రారంభం చేసిన ఎమ్మెల్యే ఆది. భూపేశ్.




కడప జిల్లా/జమ్మలమడుగు, అక్టోబర్ 09(మహి న్యూస్): స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ సర్కిల్ వద్ద తడి, పొడి చెత్త సేకరణ, తరలింపు కోసం ఏర్పాటు చేసిన 6 విద్యుత్ వాహనాలను జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, డీఈ సురేంద్ర, సీనియర్ నాయకుడు రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున, నాగేంద్ర, పారిశుధ్య సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎర్రగుంట్లలో మహిళలతో ముఖాముఖి సంభాషణ కార్యక్రమం




కడప జిల్లా/ఎర్రగుంట్ల, మహి న్యూస్ అక్టోబర్ 09; ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మహిళలతో నిర్వహించిన మహిళా బాగు -- సంభాషణ కూటమి ప్రభుత్వం కార్యక్రమానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐ=ణూా పీడీ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఎర్రగుంట్ల మండల ఎన్డీఏ కూటమి ఇన్‌ఛార్జి మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పేర్ల పార్థసారథిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్లు నాగరాజు, నాగేశ్వర్‌రెడ్డి, మహిళలు, పోలీసు అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి..!

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో కడప ఆర్డీఓ మురళీ సమీక్ష





కడప, మహి న్యూస్ అక్టోబర్ 9: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలన (ఎస్ఐఆర్--2026) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కడప ఆర్డీఓ, నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి మురళి సూచించారు. శుక్రవారం కడప ఆర్డీఓ కార్యాలయంలో సహాయ ఎన్నికల నమోదు అధికారులతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఎస్ఐఆర్--2026 కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణలు, అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిష్కారం, విచారణల నిర్వహణ, నోటీసుల పంపిణీ వంటి అంశాలపై చర్చించారు. అలాగే 'బుక్ ఏ కాల్' సేవ, జాతీయ ఓటరు సేవల పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ), ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఇతర ఎన్నికల అంశాలపై సమీక్షించారు. అక్టోబర్ 8న నిర్వహించిన ప్రత్యేక ప్రచార దినోత్సవంలో భాగంగా గైర్హాజరు, బదిలీ, మరణించిన, ఇతర కారణాలతో ఓటర్ల జాబితాలో లేని (ఏఎస్‌డీడీ) ఓటర్ల వివరాల పరిశీలనతో పాటు అర్హులైన ఓటర్లను గుర్తించే ప్రక్రియను సమీక్షించారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించడంతో పాటు, అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.

## అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో కడప విద్యార్థినికి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి..!

### రూ.25 వేల నగదు బహుమతి అందజేత




కడప, మహి న్యూస్ అక్టోబర్ 9: అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో భాగంగా ఆంధ్రప్రదేశ్ తపాలా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో కడపకు చెందిన విద్యార్థిని కుమారి సేగు వెంకట నాగసుమ గాయత్రి ప్రథమ బహుమతి సాధించారు. కడపలోని గురుకుల్ విద్యాపీఠ్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆమె ప్రతిభకు గుర్తింపుగా తపాలా శాఖ తరఫున రూ. 25 వేల నగదు బహుమతికి సంబంధించిన చెక్కును శుక్రవారం అందజేశారు. యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే 2026 అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో భాగంగా భారత తపాలా శాఖ, పాఠశాల విద్యాశాఖ సమన్వయంతో ఈ పోటీని నిర్వహించాయి. తొమ్మిది నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పాఠశాల విద్యార్థులు ఇందులో పాల్గొనేందుకు అర్హులు. ఉత్తర రచన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెంపొందడంతో పాటు తపాలా సేవలపై అవగాహన మెరుగుపడుతుందని తపాలా శాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జి. కిరణ్, సహాయ తపాలా సూపరింటెండెంట్లు ఎస్. నరసింహులు, ఎ. విజయ భాస్కర్‌తో పాటు పాఠశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.



## వైద్య, ఆరోగ్య కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప జిల్లా । మహి న్యూస్ । అక్టోబర్ 9: వైఎస్ఆర్ కడప జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ అనుబంధ వైద్య, ఆరోగ్య సంరక్షణ సంస్థల్లో 2026--27 విద్యా సంవత్సరానికి వివిధ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ ప్రకటించింది. దరఖాస్తులను అక్టోబర్ 5 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. పూర్తి చేసిన దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాల నకళ్లు, రూ. 100 ప్రాసెసింగ్ ఫీజుతో కలిపి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలి. కోర్సులు, సీట్ల సంఖ్య, విద్యార్హతలు, రిజర్వేషన్ నిబంధనలు తదితర వివరాలను www.apsahpc.co.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు. తరగతులు అక్టోబర్ 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అర్హులైన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# వివేకా హత్య కేసులో ఎన్నో జవాబు లేని ప్రశ్నలు!

### కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు

కడప, మహి న్యూస్: అక్టోబర్ 09 : కడప ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఇంకా అనేక ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.

### వివేకా హత్య కేసుపై విమర్శలు

వివేకానందరెడ్డి హత్యను వైసీపీ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని భూపేష్ రెడ్డి ఆరోపించారు. కేసు దర్యాప్తు సమయంలో సీబీఐ అధికారులపై ఒత్తిడి తెచ్చారని, కీలక వ్యక్తుల అరెస్టులను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ కేసుకు సంబంధించి ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ, హత్య కేసు



దర్యాప్తు తీరుపై పలు అనుమానాలు ఉన్నాయని, కీలక సాక్షుల మరణాలపై కూడా సమగ్ర విచారణ జరగాలని అభిప్రాయపడ్డారు. కేసులో నిందితులుగా పేర్కొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో రాజకీయ హత్యలు, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.

### కూటమి పాలనలో అభివృద్ధి

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆదినారాయణరెడ్డి తెలిపారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల పనులు, గృహ నిర్మాణం, పర్యాటక రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు.

### స్థానిక ఎన్నికల్లో కూటమి సమన్వయం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతాయని నాయకులు తెలిపారు. కూటమి అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో కడప విద్యార్థినికి ప్రథమ బహుమతి

### రూ.25 వేల నగదు బహుమతి అందజేత




కడప । మహి న్యూస్ । అక్టోబర్ 9: యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 అంతర్జాతీయ ఉత్తర రచన పోటీలో కడపకు చెందిన విద్యార్థిని సేగు వెంకట నాగసుమ గాయత్రి ఆంధ్రప్రదేశ్ తపాలా సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. కడపలోని గురుకుల్ విద్యాపీఠ్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆమెకు భారత తపాలా శాఖ తరఫున రూ. 25 వేల నగదు బహుమతి చెక్కును అక్టోబర్ 9న అందజేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, భాషా నైపుణ్యం, భావ వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు తపాలా సేవలపై అవగాహన కల్పించేందుకు ఈ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో 9 నుంచి 15 ఏళ్ల వయస్సు గల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తపాలా శాఖ అధికారులు విద్యార్థినిని అభినందించి, భవిష్యత్తులోనూ ఇటువంటి పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కడప డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జి. కిరణ్, ఏఎస్పీ (హెచ్‌క్యూ), ఎస్. నరసింహులు, ఏఎస్పీ (ఆర్), ఎ. విజయ భాస్కర్, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## దీపావళి టపాసుల విక్రయ లైసెన్సుల కోసం ఈ నెల 17లోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మదనపల్లె, మహి న్యూస్, అక్టోబర్ 9: దీపావళి పండుగ సందర్భంగా 2026 సంవత్సరానికి టపాసుల విక్రయాల కోసం కొత్త తాత్కాలిక లైసెన్సులు పొందాలనుకునే వారు, ఇప్పటికే లైసెన్సులు కలిగి ఉండి రెన్యువల్ చేసుకోవాలనుకునే వారు ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త తాత్కాలిక లైసెన్సుల కోసం ఫారం ఏఈ-5, రెన్యువల్ కోసం ఫారం ఆర్ఈ -1లో దరఖాస్తులను సంబంధిత సబ్ కలెక్టర్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.లైసెన్సుదారులు సబ్ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు సూచించిన ప్రదేశాల్లోనే టపాసులను విక్రయించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల్లో విక్రయాలు జరిపితే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## వీరేశ్వర స్వామివారికి ఘనంగా ఏకాదశ హారతులు..



తాళ్ళరేవు, మహి న్యూస్, అక్టోబర్ 9: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామివారి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా ఏకాదశ హారతుల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకంఠం భీమేశ్వర శర్మ బ్రహ్మత్వంలో దంగుడు బియ్యం వీరన్న దంపతులు స్వామివారికి ఏకాదశ హారతులు సమర్పించారు. ప్రతి నెలా మాస శివరాత్రి సందర్భంగా దాతల సహకారంతో ఈ ఏకాదశ హారతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. స్వామివారికి ఏకాదశ హారతుల కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని వీరన్న దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంపై అవగాహన కార్యక్రమం

### విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించిన కౌన్సిలర్ గంగా భవానిలి



ఐ.పోలవరం, మహి న్యూస్, అక్టోబర్ 9: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలంలోని ఎంపీయూపీ గోగుల్లంక పాఠశాలలో గురువారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం కాగా, పాఠశాలలకు సెలవు నేపథ్యంలో ఒక రోజు ముందుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.కె. మహబూబ్ బాషా, సమగ్ర శిక్ష ఏపీసీ జి. మమ్మీ, జీసీడీవో రామదేవి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐ.పోలవరం మండల విద్యాశాఖాధికారులు ఎంఈవో-1 డేవిడ్, ఎంఈవో-2 ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ గంగా భవాని జక్కపు విద్యార్థులకు మానసిక ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు తమ భావాలను అర్థం చేసుకోవడం, ఒత్తిడి, సమస్యలను సానుకూల దృక్పథంతో ఎదుర్కోవడం అలవర్చుకోవాలని సూచించారు. అవసరమైనప్పుడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు లేదా కౌన్సిలర్ల సహాయం తీసుకోవాలని వివరించారు. అలాగే పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం, విశ్రాంతి తీసుకోవడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. భావోద్వేగాలను నియంత్రించుకోవడం, మొబైల్ ఫోన్ స్క్రీన్ టైమ్‌ను తగ్గించడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మానసిక ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీయూపీ గోగుల్లంక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.డి. ధనీషా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## యానాం గోదావరిలో రూ.18 వేలు పలికిన పులస!

### 1.2 కిలోల పులస చేపకు భారీ ధర.. కిలో చేప రూ.13 వేలకు విక్రయం



యానాం, మహి న్యూస్, అక్టోబర్ 9: గౌతమి గోదావరిలో పులస చేపల సందడి మొదలైంది. నదిలో వరద నీరు పుష్కలంగా ప్రవహిస్తుండటంతో మత్స్యకారుల వలకు పులస చేపలు అడపాదడపా చిక్కుతున్నాయి. ఈ క్రమంలో 1.2 కిలోల బరువున్న ఓ పులస చేప వేలంలో ఏకంగా రూ. 18 వేల ధర పలికింది. అలాగే కిలో బరువున్న మరో పులస చేప రూ. 13 వేలకు విక్రయమైంది. గోదావరిలో పులస చేపలు లభిస్తుండటంతో స్థానిక మత్స్యకారులకు ఆశాజనకంగా మారింది. పులస చేపలకు ఉన్న ప్రత్యేక రుచి, మార్కెట్‌లో అధిక డిమాండ్ కారణంగా వేలంలో భారీ ధరలు లభిస్తున్నాయి. మరోవైపు, స్థానికంగా గౌతమి గోదావరిలోనే పులస చేపలు దొరుకుతుండటంతో బయట ప్రాంతాల నుంచి తీసుకొచ్చే నకిలీ పులస చేపల విక్రయాలు తగ్గుముఖం పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వరద నీటి ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో మరిన్ని పులస చేపలు వలకు చిక్కుతాయనే ఆశతో మత్స్యకారులు ఎదురుచూస్తున్నారు.

# స్పెషల్ టెట్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



మదనపల్లె, మహి న్యూస్, అక్టోబర్ 9: అన్నమయ్య జిల్లాలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న ఏపీ స్పెషల్ టెట్--2026 (ఇన్ సర్వీస్ టీచర్స్) పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పరీక్షల నిర్వహణపై జాయింట్ కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,616 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందులో మదనపల్లెలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 240 మంది, రాయచోటిలోని భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో 420 మంది, శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో 956 మంది అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు అభ్యర్థుల కోసం ఆర్టీసీ వారు సరిపడే బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పోలీస్ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించాలని, కేంద్రాలలో మెడికల్ అండ్ హెల్త్ వారు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు తదితర మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. ఈ పరీక్షలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా మదనపల్లి లోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సెంటర్ కు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె. ప్రభాకర్ రెడ్డి,భాస్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల రాయచోటి కు సి.రామకృష్ణుడు, శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలకు యం. బాలాజీ నాయక్ నియమించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు నియమించిన డిపార్ట్‌మెంటల్ అధికారులు ఉదయం 8 గంటలకే విధులకు హాజరుకావాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అభ్యర్థుల హాల్‌టికెట్లు, గుర్తింపు కార్డులు, ఇతర ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించిన తర్వాతే పరీక్షలకు అనుమతించాలన్నారు. నామినల్ రోల్స్‌లో పేర్లు, తండ్రి పేర్లు, పుట్టిన తేదీలకు సంబంధించిన చిన్నపాటి అక్షర దోషాలను సరైన ఆధారాల ఆధారంగా మాత్రమే సరిచేయాలని, సవరించిన వివరాలను అదే రోజు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు. దివ్యాంగ అభ్యర్థులకు నిబంధనల ప్రకారం స్క్రైబులను, అదనపు సమయాన్ని కల్పించాలని, జిల్లా విద్యాశాఖాధికారి అనుమతితోనే సహాయకులను కేటాయించాలని తెలిపారు. హాల్‌టికెట్‌పై ఫోటో లేని అభ్యర్థులు ఇటీవలి ఫోటోతో పాటు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును తీసుకువస్తేనే నిబంధనల ప్రకారం అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కేంద్రం పేరు, కోడ్, పరీక్షల షెడ్యూల్ తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు ముందస్తుగా స్పష్టమైన సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు విడతల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షలు పూర్తయ్యాక అవసరమైన నివేదికలు, సవరించిన నామినల్ రోల్స్‌ను నిర్ణీత గడువులోగా సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలకు సంబంధించిన అధికారులు ఒక వాట్సాప్ గ్రూప్ ను తయారు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని పై అధికారులకు తెలియజేయాలని, ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని స్పెషల్ టెట్ పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా డిఇఓ సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో శ్రావణి, మెడికల్, పోలీస్, ఏపీ ఎస్పీడీసీఎల్ , సంబంధిత ఎమ్మార్వోలు,ఎంఈఓ లు,ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com